




మన

# భానుపురి

ఇది సూర్యాపేట వార్తల ఉషాకిరణం

గురువారం 8 అక్టోబర్ 2026 ఎడిటర్ :- బచ్చు పురుషోత్తం పేజీలు :- 2





## పోషణతోనే ఆరోగ్యవంతమైన సమాజం









భానుపురి/ సూర్యాపేట ప్రతినిధి

పోషకాహారంతోనే ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించవచ్చని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. బుధవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని స్టార్ బ్లాంకెట్ హాల్‌లో తొమ్మిదో పోషణ మాసం సందర్భంగా నిర్వహించిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు పోషకాహారం అందించడంపై ప్రత్యేక దృష్టి సారించా లన్నారు. ప్రతి కుటుంబంలో పోషకాహార ప్రాధా న్యతపై అవగాహన కల్పించాలని సూచి ంచారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందుతున్న సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. చిన్నా రుల్లో పోషకాహార లోపాన్ని గుర్తించి సకాలంలో అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. ఆరోగ్యక రమైన ఆహారపు అలవాట్లపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ కార్య క్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాధి, వైస్ చైర్మన్ షఫీ ఉల్లా, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కుమ్మరి కుంట్ల వేణుగోపాల్,జిల్లా సంక్షేమ అధికారి నరసిం హారావు, సిడిపిఓ సుబ్బలక్ష్మి, కౌన్సిలర్లు జహీర్, తాహెర్, అంజలి, వీరమ్మ, నాగమ్మ, కళావతి, జ్యోతి, ఝాన్సీ తదితరులు పాల్గొన్నారు.

## పట్టణ అభివృద్ధికే పెద్దపీట - మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది



భానుపురి /సూర్యాపేట టౌన్

పట్టణ ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడమే లక్ష్యంగా అభివృద్ధి పనులను చేపడుతున్నామని మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది తెలిపారు.బుధవారం పట్టణంలోని 18వ వార్డులో రూ. 5 లక్షల వ్యయంతో చేపట్టనున్న సీసీ డ్రైన్ నిర్మాణ పనులకు ఆమె శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ, పట్టణంలోని ప్రతి వార్డులో అవసరమైన మౌలిక వసతులను గుర్తించి దశలవారీగా అభివృద్ధి పనులు చేపడుతున్నామని అన్నారు. ప్రజలకు ఇబ్బందులు లేకుండా డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచడంతో పాటు రహదారుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు.సీసీ డ్రైన్ నిర్మాణంతో వర్షాకాలంలో మురుగునీరు నిలిచిపోకుండా ప్రజలకు ఇబ్బందులు తగ్గుతాయని పేర్కొన్నారు. పట్టణ అభివృద్ధికి ప్రజాప్రతి నిధులు, అధికారులు సమన్వయంతో పని చేస్తున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ డాక్టర్ రామ్మూర్తి యాదవ్, వైస్ చైర్మన్ షఫీ ఉల్లా, ఫ్లోర్ లీడర్ కుమ్మరికుంట్ల వేణుగోపాల్, కాంగ్రెస్ నాయకులు మాలోత్ చంద్రు నాయక్, నిమ్మల వెంకన్న మున్సిపల్ డి.ఇ.ప్రణయ్ రెడ్డి,ఏ.ఇ.తిరుమలయ్య వార్డు అధికారి నాగార్జున వార్డు ప్రజలు, మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బుల్లెట్ ట్రైన్ కొనసాగింపు కు బిజెపి సంపూర్ణ మద్దతు

భానుపురి/సూర్యాపేట టౌన్




కేంద్రం ప్రకటించిన శంషాబాద్ నుండి జాతీయ రహదారి 65 మీదుగా అమరావతి చెన్నై వెళ్లే బుల్లెట్ ట్రైన్ ను పక్కదారి పట్టిస్తున్న వారికి వ్యతిరేకంగా కొనసాగుతున్న బుల్లెట్ ట్రైన్ ఉద్యమానికి సంపూర్ణ మద్దతు తెలుపుతున్నట్లు బిజెపి జిల్లా అధ్యక్షురాలు చల్ల శ్రీలత రెడ్డి తెలిపారు. బుల్లి ట్రైన్ సాధన తెలుగులో చేపట్టిన రిలే నిరాహార దీక్షలో 55వ రోజు జిల్లా బిజెపి పార్టీ ఆధ్వర్యంలో దీక్షలో కూర్చొని వారు మాట్లాడారు. కేంద్రం బుల్లెట్ ట్రైన్ ఇచ్చినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం భూసేకరణ సాకుతో తమ ఇష్టానుసారంగా బుల్లెట్ ట్రైన్ పక్కదారి పట్టిస్తే కోరుకునేది లేదని వారు హెచ్చరించారు. ప్రధాన పట్టణాలు వారి జ కేంద్రాల మీదుగా ప్రజల అవసరాలకు అనుగుణంగా కొనసాగాల్సిన బుల్లెట్ ట్రైన్ కొందరీ ప్రయోజనాల కోసం మార్పులు చేస్తే ఉపేక్షించేది లేదన్నారు. రాష్ట్ర బిజెపి ప్రజా ప్రతినిధులతో పాటు కేంద్ర మంత్రులతో పార్టీపరంగా చర్చలు జరిపి శంషాబాద్ నుండి చెన్నైకి వెళ్లే వెళ్లే ట్రైన్ జాతీయ రహదారి 65 సూర్యాపేట మీదుగా కొనసాగేలా వ్యక్తిని తీసుకొస్తామని హామీ ఇచ్చారు. బుల్లెట్ ట్రైన్ ఈ ప్రాంతానికి రాకపోతే కుట్రలు చేసే పార్టీలకు ప్రభుత్వాలకు ఈ ప్రాంతంలో ఉనికి ఉండదన్నారు. ప్రజల ఆకాంక్షను నెరవేర్చేందుకు బుల్లెట్ ట్రైన్ సాధనలో జిల్లా పార్టీ తరపున ఇలాంటి పోరాటానికైనా సిద్ధంగా ఉన్నామని ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఈ దీక్షను సాయంత్రం ఉద్యమ గౌరవ సలహాదారులు పెద్దిరెడ్డి గణేష్ నిమ్మరసం వచ్చి విరమింప చేశారు.

## యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో టైర్లు దగ్ధం చేసి భారీ నిరసన

భానుపురి /సూర్యాపేట టౌన్



కేంద్ర ఎన్నికల కమిషన్ జ్ఞానేశ్ కుమార్ ను అరెస్టు చేసి ఓటు చోరీ పై సమగ్ర విచారణ జరపాలని డిమాండ్ చేస్తూ శాంతియుతంగా నిరసన చేస్తున్న కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీతో పాటు మరికొందని అరెస్ట్ చేయడం హేయమైన చర్య అని యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఎలిమినేటి అభినయ్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండ్ వద్ద ఎసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పోతు భాస్కర్, డిసిసి అధ్యక్షులు గుడిపాటి నర్సయ్యలా సూచనలతో యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు జావేద్ బేగ్ ఆధ్వర్యంలో టైర్లు దగ్ధం చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఓట్ చోరీకి పాల్పడుతుందని కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ చెప్తున్న నాడు ఎవరు పట్టించుకోలేదని నేడు సిఇసి జ్ఞానేశ్ కుమార్ అలంబిస్తున్న తీరుతో తేటతెల్లమైందని అన్నారు. కమిషన్లోని మిగతా ఇద్దరు సభ్యుల తీర్మానం లేకుండా జ్ఞానేష్ కుమార్ ఏకపక్షంగా అధికార బిజెపికి అనుకూలంగా వ్యవహరిస్తూ కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా ఉండే సామాజిక వర్గాల ఓట్లను తొలగించేందుకు భారీకుట్రను చేశారని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే జ్ఞానేశ్ కుమార్ ను విధుల నుండి తొలగించి అరెస్టు చేసి ఓటు చోరీపై సమగ్ర విచారణ చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో కాంగ్రెస్ పార్టీతో కలిసి యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్ర మంలో కాంగ్రెస్ పార్టీ మాజీ పట్టణ అధ్యక్షులు బైరు వెంకన్న గౌడ్, అంజద్ అలీ , జిల్లా కోశాధికారి కక్కిరేణి శ్రీనివాస్, కౌన్సిలర్లు నాగుల వాసు, భానుతు సైదులు నాయక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు అక్కినపల్లి జానయ్య,గడ్డం వెంకన్న, ఇశ్రార్ అహ్మద్, రుద్రంగి రవి, నరేందర్ నాయుడు, సాయి నేత, దంతాల సాయి నవీన్, సాజిత్ ఖాన్ (నీడ్స్), గుణగంటి సైదులు యూత్ కాంగ్రెస్ జిల్లా సోషల్ మీడియా కోర్డినేటర్ బాణాల పవన్, కోకోర్డి నేటర్ వినయ్,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు అనిల్ మల్లేపక, దంతలా నవీన్, యూత్ కాంగ్రెస్ మండల్ ఉపాధ్యక్షులు కప్పల మహేష్ యూత్ కాంగ్రెస్ నాయకులు లక్ష్మణ్, రఫీ, ఆదిల్ భార్గవ్, శివ, భారత్, అభి, అనిల్, సుహాస్, మహేష్ ,పండు, రమేష్, శేకర్, చిన్న బాబు తదితరులు పాల్గొన్నారు

## బుల్లెట్ ట్రైన్ అలైన్మెంట్ మార్చిన దొంగల పని పడతాం

భానుపురి/సూర్యాపేట టౌన్

మలిదశ తెలంగాణ ఉద్యమాన్నీ ఉద్యమాలకు నాకు పలు కుతాం..బుల్లెట్ ట్రైన్ కారిడార్ సూర్యాపేట మీదుగా వెళుతుందని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్పష్టమైన ప్రకటన చేయాలి. సూర్యాపేట బుల్లెట్ ట్రైన్ కు శత్రువులను ప్రకటి స్తాం వారి రాజకీయ పునాదులు కదిలిస్తాం.మీడియా సమా వేశంలో బుల్లెట్ రైలు మరియు రైల్వే కారిడార్ అఖిలపక్ష పోరాట కమిటీ.సూర్యాపేట.కేంద్ర ప్రభుత్వం భారత పార్లమె ంటు సాక్షిగా మంజూరు చేసిన శంషాబాద్ నుండి జాతీయ రహదారి 65 సమాంతరంగా సూర్యాపేట మీదుగా చెన్నై వెళ్లే బుల్లెట్ ట్రైన్ ను మొదటి సర్వే ప్రకారము యధావిధిగా కొనసాగించాలని ఈ విషయమై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆమోదం తెలుపుతూ అక్టోర్ 15 లోపు ప్రకటన చేయాలని బుల్లెట్ రైలు మరియు రైల్వే కారిడార్ సాధన పోరాట కమిటీ కేంద్ర స్వ ప్రభుత్వానికి అల్టిమేట్ జారీ చేశాయి బుధవారం సూర్యాపేట పట్టణంలోని శ్రీ గ్రాండ్ హోటల్ లో జరిగిన మీడియా సమావేశశీలో కన్వీనర్ ప్రొఫెసర్ ఆరుట్ల జానకి రెడ్డి మాట్లాడుతూ బుల్లెట్ ట్రైన్ కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన తర్వాత అలైన్మెంట్ను మార్చేందుకు కుట్ర పడుతున్న దొంగలు బయటకు రావాలని వారన్నారు. కేంద్రంలో బిజెపి రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలో ఉండి బుల్లెట్ ట్రైన్ పక్కతోవ పట్టిస్తున్న వారిని బహిరంగంగా విమర్శించలేని పార్టీలు మల్ల గులాలు పడుతున్నారని అలైన్మెంట్ మార్చిన వారిపై ఉద్యమం కొనసాగించేందుకు అడుగులు ముందుకు వేస్తుం దని అన్నారు. 15లోగా నీగ్గు తేల్చకుంటే ఆ దొంగలెవరో పసిగట్టి వారిని సూర్యాపేట జాతీయ రహదారి 65 మీద ఉన్న పట్టణ ప్రజల పాలిట ద్రోహులుగా బహిరంగంగా ప్రకటిస్తశీ అన్నారు. రెండు రాష్ట్రాల రాజధానుల మధ్య అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిన ఉద్యమాల చరిత్ర గలిగిన సూర్యాపేటకు బుల్లెట్ ట్రైన్ రాకుండా అడ్డుకున్న పార్టీలను ద్రోహులను రాజకీయ సమాధికి పునుకుంటాం అన్నారు ఉద్యమాలు చేపడుతుందని హెచ్చరించారు. బుల్లెట్ ట్రైన్ పక్కదో పట్టించే పార్టీలకు జాతీయ రహదారి పట్టణాలతో పాటు ఉమ్మడి నల్లగొండ జిల్లాలో పుట్టగతులు లేకుండా చేస్తామని అన్నారు. అధికారంలో ఉన్న పార్టీల నాయకులు క్రింది స్థాయిలో ఉద్యమంలో ఉంటే పై స్థాయిలో మాత్రం మౌనంగా ఉంటు న్నారణి అన్నారు. ఇప్పటికే 80 రోజు లుగా ఉద్యమ పోరాటాలు 55 రోజులుగా రిలే నిరాహార దీక్షలు కొనసాగుతుండగా ప్రజా ప్రతినిధులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరి కాదు అన్నారు. అక్టోబర్ 15 తర్వాత చేపట్టే ఉద్యమాలు



సూర్యాపేట పోరాట పటిమ పున రావృత్తం అవుతాయన్నారు. బుల్లెట్ ట్రైన్ రాకపోతే సూర్యా పేట ప్రజల ఆగ్రహ జ్వాలల్లో కుట్రలు చేస్తున్న పార్టీలు మాడి మసైపోతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ , నిమ్మల శ్రీనివాస్ గౌడ్, రమణాచారి,ధర్మార్జున్, మల్లు నాగార్జున రెడ్డి, కర్నాటి కిషన్,బెజవాడ వెంకటేశ్వర్లు, డేవిడ్ కుమార్, కొత్తపల్లి శివకుమార్, భూపతి రాములు,వెలుగు వనిత, సట్టు నాగయ్య, బూర వెంకటేశ్వర్లు, బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి పౌరుని రక్షణ, భద్రత పోలీసు బాధ్యత

భానుపురి/సూర్యాపేట ప్రతినిధి

సూర్యాపేట జిల్లాలో ప్రతి బుధవారం నిర్వహిస్తున్న సైబర్ జాగ్రత్త దినోత్సవం లో భాగంగా సూర్యాపేట పోలీసుల ఆధ్వర్యంలో సూర్యాపేట జిల్లా కేంద్రంలో గల ప్రభుత్వ మెడికల్ కళాశాలలో సైబర్ మోసాల నివారణ, సైబర్ సెక్యూరిటీపై గురువారం రోజున అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా సైబర్ నేరాల నివారణకు సంబంధించిన అవగాహన పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ నరసింహ మాట్లాడుతూ... ప్రతి పౌరుడి భద్రత, రక్షణే పోలీసుల ముఖ్య విధి అని తెలిపినారు, పౌరుల రక్షణలో అనుక్షణం పని చేస్తున్నాము అన్నారు. సమాజంలో జరిగే ఆర్థిక నేరాలు నేరాలు, దొంగతనాల్లో ప్రస్తుతం సైబర్ మోసాలే అత్యధికంగా 80 శాతం నమోదవుతున్నాయని అన్నారు. ప్రజల అత్యాశ, అవగాహన లోపాన్ని ఆయుధంగా చేసుకున్న సైబర్ మోసగాళ్ళు సుదూర ప్రాంతాల్లో ఉండి ఆర్థిక నష్టాన్ని కలిగిస్తున్నారు. నిరుపేదలు, పండ్లు, కూరగాయలు అమ్మేవారు, టిఫిన్ బండ్లు, చిన్నపాటి దుకాణాలు నడుపుకునే వారి పేర్లతో నకిలీ, అద్దె బ్యాంక్ ఖాతాలను తెరిచి, పెద్ద మొత్తంలో లావాదేవీల కోసం కరెంట్ ఖాతాలను కూడా కొనుగోలు చేస్తున్నారు అన్నారు. ఒక ఆరాటంలో ఉండి బ్యాంక్ కథలు ఆపరేట్ చేస్తూ, మరో ప్రాంతంలో డబ్బులు విత్ డ్రా చేస్తుండటం వల్ల వారిని గుర్తించడం కష్టమవు తోంది. గతంలో భౌతిక దొంగతనాలకు సంబంధించి ఆధారాలు లభించేవని, కానీ ప్రస్తుత సైబర్






మోసాల్లో ఆధారాలు దొరకని అన్నారు. ఏ బ్యాంకు అధికారులు గానీ, దర్యాప్తు/పోలీసు సంస్థలు గానీ ఫోన్ చేసి వ్యక్తిగత వివరాలు, బ్యాంక్ ఖాతా వివరాలు అడగరని, డిజిటల్ అరెస్ట్ చేస్తామని చెప్పే మాటలను అస్సలు నమ్మవద్దని స్పష్టం చేశారు. సైబర్ మోసానికి గురైతే వెంటనే 1930 టోల్ ఫ్రీ నంబర్‌కు ఫిర్యాదు చేయాలని సూచించారు. ఆన్‌లైన్ ట్రేడింగ్, ఆన్‌లైన్ పెట్టు బడులు పెట్టేటప్పుడు లేదా అపరిచిత వ్యక్తులతో లావాదేవీలు జరిపేటప్పుడు ఒక్క నిమిషం ఆగి ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని కోరారు. విద్యార్థులు సైబర్ మోసాల పట్ల అవగాహన పెంచుకుని వారియర్లుగా మారాలని, తమ తల్లిదం డ్రులను, సమాజాన్ని చైతన్యవంతం చేయాలని పిలుపునిచ్చారు.

**-రాగింగ్ విష సంస్కృతి -- కఠిన చర్యలు తప్పవు:.**

కళాశాలల్లో రాగింగ్ అనేది విష సంస్కృతి అని, తోటి విద్యార్థులను ఇబ్బందులకుగురి చేయడం తీవ్రమైన నేరమని ఎస్పీ హెచ్చరించారు. రాగింగ్‌కు పాల్పడితే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు కళాశాల నుండి టర్మినేట్ చేయడం జరుగుతుందని స్పష్టం చేశారు. విద్యార్థులు లక్ష్యంతో, ఏకాగ్రతతో చదువుకుని ఉన్నత స్థానాలకు చేరాలని, తల్లిదండ్రుల కలలను, గురువుల ఆశయాలను నెరవేర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా మెడికల్ వైద్యాధికారి వెంకట్రాములు, మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ మాలతి, మెడికల్ సూపరింటెండెంట్ శ్రవణ్ కుమార్, స్థానిక డిఎస్పీ ప్రసన్న కుమార్, పట్టణ ఇన్స్పెక్టర్ వెంకటయ్య, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రామా రావు, స్థానిక ఎస్సైలు యాదవేందర్ రెడ్డి, అజయ్ కుమార్, షీ టీమ్ ఎస్సై నీలిమ, పోలీసు కళాబృందం కళాశాల వైద్య ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, పాల్గొన్నారు.

# సైబర్ మోసాల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలి

భానుపురి/సూర్యాపేట ఎస్పీ కార్యాలయం

సైబర్ మోసాల నివారణ, ప్రజల్లో అవగాహన కల్పించేందుకు సూర్యాపేట జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో ప్రతి బుధవారం నిర్వహిస్తున్న పోలీస్ ప్రజా భరోసా, "సైబర్ జాగ్రత్ దివాస్" కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సైబర్ మోసాల నివారణ, ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ధ్రువీకరించండి "ఆగండి, ఆలోచించండి, ధృవీకరించిండి నిర్ణయం తీసుకోండి" అనే నినాదంతో రూపొందించిన అవగాహన పోస్టర్‌ను జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్, జిల్లా ఎస్పీ కె. నరసింహ సంబంధిత అధికారులతో కలిసి పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఐఏఎస్ మాట్లాడుతూ, ప్రస్తుత డిజిటల్ యుగంలో సాంకేతిక పరిజ్ఞానంతో పాటు డిజిటల్ అవగాహన, సైబర్ భద్రతపై జ్ఞానం ప్రతి ఒక్కరికీ అవసరమన్నారు. ప్రజలు సైబర్ మోసాలకు గురికాకుండా జాగ్రత్తలు పాటించాలని, తమ కుటుంబ సభ్యులు, స్నేహితులు, చుట్టుపక్కల వారిని కూడా అప్రమత్తం చేయాలని సూచించారు. ప్రతి ఒక్కరూ "సైబర్ వారియర్"గా మారి సైబర్ నేరాల నివారణలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. అనుమానిత వ్యక్తుల నుంచి వచ్చే ఫోన్ కాల్స్, మెసేజ్‌లు, సోషల్ మీడియా సందేశాలు, అనుమానాస్పద లింకులను అనుసరించవద్దని కలెక్టర్ సూచించారు. తెలియని వ్యక్తులు సూచించే పెట్టుబడులు, ఆన్‌లైన్ టాస్కులు, అధిక లాభాల పథకాలలో భద్రతను నిర్ధారించుకోకుండా డబ్బులు పెట్టుబడి పెట్టవద్దన్నారు. తక్కువ సమయంలో ఎక్కువ డబ్బు సంపాదించవచ్చనే అత్యాశకు లోనుకావద్దని ప్రజలను హెచ్చరించారు. తెలియని అనుమానస్పద లింకులపై అనుసరించి అపరిచితులకు డబ్బు పంపవద్దు, OTP, PIN, CVV, పాస్‌వర్డ్‌లు ఎవరికీ చెప్పవద్దు. అనుమానాస్పద యాప్‌లను డౌన్‌లోడ్ చేయవద్దు. తక్కువ పెట్టుబడితో భారీ లాభాలు వస్తాయనే ఆఫర్లను నమ్మవద్దు. సోషల్ మీడియాలో వ్యక్తిగత, బ్యాంకింగ్ వివరాలను పంచుకోవద్దు. పోలీస్, CBI, CID, RBI వంటి సంస్థల పేరుతో వచ్చే బెదిరింపు కాల్స్‌ను నమ్మవద్దు. "డిజిటల్ అరెస్ట్" పేరుతో ఎవరైనా డబ్బులు అడిగితే వెంటనే 1930కు సమాచారం ఇవ్వాలి. సైబర్ మోసానికి గురైతే వెంటనే 1930కు కాల్ చేయాలి లేదా cybercrime.gov.ఇఅలో ఫిర్యాదు చేయాలి అని కలక్టర్ అన్నారు.జిల్లా ఎస్పీ కె. నరసింహ మాట్లాడుతూ, సూర్యాపేట జిల్లాలో సైబర్ నేరాల నివారణ కోసం నిరంతరం అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రతి బుధవారం నిర్వహించే "పోలీస్ ప్రజాబరోసా", "సైబర్ జాగ్రత్ దివాస్" కార్యక్రమాల్లో భాగంగా ప్రజలకు సైబర్ నేరాలపై అవగాహన కల్పిస్తున్నామని చెప్పారు. రాష్ట్ర సైబర్ సెక్యూరిటీ విభాగం సూచనల మేరకు జిల్లా పోలీస్ శాఖ అప్రమత్తంగా పనిచేస్తోందన్నారు. ప్రజల అత్యాశ, అవగాహన లోపాన్ని సైబర్ నేరగాళ్లు తమకు అనుకూలంగా మార్చుకుంటున్నారని ఎస్పీ తెలిపారు. ఫోన్ కాల్స్, సోషల్ మీడియా ప్లాట్‌ఫార్మ్‌లు, వాట్సాప్, ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, టెలిగ్రామ్, మెయిల్ తదితర మార్గాల ద్వారా ప్రజలను సంప్రదించి వ్యక్తిగత, బ్యాంకింగ్ వివరాలను సేకరించి మోసాలకు పాల్పడుతున్నారని వివరించారు. తక్కువ పెట్టుబడితో తక్కువ సమయంలో భారీ లాభాలు వస్తాయని నమ్మించి సైబర్ నేరగాళ్లు ప్రజలను మోసం చేస్తున్నారని ఎస్పీ తెలిపారు. ఆన్‌లైన్ ట్రేడింగ్, పెట్టుబడులు, టాస్క్‌లు, వర్చువల్ అకౌంట్ల పేరుతో నకిలీ యాప్‌లు, వెబ్‌సైట్లలో డబ్బులు జమ చేయించి, అకౌంట్‌లో భారీ మొత్తాలు ఉన్నట్లుగా చూపించి, వాటిని విత్‌డ్రా చేసుకునేందుకు మరింత డబ్బు చెల్లించాలని కోరుతూ మోసాలకు పాల్పడుతున్నారని చెప్పారు. సీబీఐ, సీఐడీ, ఐబీ తదితర కేంద్ర దర్యాప్తు సంస్థల పేర్లు ఉపయోగిస్తూ, పోలీస్ అధికారులు లేదా ఇతర అధికారుల ఫొటోలు, నకిలీ గుర్తింపు కార్డులు చూపిస్తూ వీడియో కాల్స్ చేసి "మీపై కేసు నమోదైంది", "మీ ఫోన్‌లో అక్రమ కార్యకలాపాలు గుర్తించాం", "మీరు డిజిటల్ అరెస్ట్‌లో ఉన్నారు" అంటూ ప్రజలను భయభ్రాంతులకు గురిచేసి డబ్బులు డిమాండ్ చేస్తున్నారని ఎస్పీ తెలిపారు. మాదకద్రవ్యాల రవాణా, మనీలాండరింగ్, మానవ అక్రమ రవాణా తదితర నేరాలతో మీకు సంబంధం ఉందని చెప్పి కేసుల నుంచి తప్పించాలంటే డబ్బులు చెల్లించాలని కోరడం సైబర్ నేరగాళ్ల మోసపూరిత




పద్ధతి అని తెలిపారు. "డిజిటల్ అరెస్ట్" అనే విధానం లేదని ప్రజలు స్పష్టంగా గుర్తించాలని ఎస్పీ సూచించారు. ఏ ప్రభుత్వ లేదా పోలీస్ అధికారి ఫోన్ లేదా వీడియో కాల్ ద్వారా బెదిరించి డబ్బులు చెల్లించాలని కోరితే నమ్మవద్దన్నారు. ఎవరైనా సైబర్ మోసానికి గురైనట్లయితే ఆలస్యం చేయకుండా వెంటనే 1930 సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్‌కు ఫోన్ చేయాలని ఎస్పీ సూచించారు. మోసానికి సంబంధించిన ఫోన్ నంబర్లు, మెసేజ్‌లు, లింకులు, బ్యాంక్ లావాదేవీ వివరాలు, స్క్రీన్‌షాట్‌లు వంటి ఆధారాలను భద్రపరచుకోవాలని తెలిపారు. "గోల్డెన్ అవర్"ను సద్వినియోగం చేసుకుంటే మోసపోయిన నగదును నిలిపివేయడం లేదా రికవరీ చేసే అవకాశాలు మెరుగుపడతాయని తెలిపారు. అందువల్ల మోసం జరిగిన విషయం దాచకుండా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ ఐఏఎస్ లు అనూష, రవితేజ , సూర్యాపేట డివిజన్ డీఎస్పీ ప్రసన్న కుమార్, పట్టణ ఇన్‌స్పెక్టర్ వెంకటయ్య, స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ రామారావు, టెక్నికల్ టీమ్ ఎస్‌ఐ సాయిరామ్, ఆర్ఎస్‌ఐ సాయిరామ్, సురేష్, చివ్వెంల ఎస్‌ఐ మహేష్, జిల్లా సైబర్ సెక్యూరిటీ సెల్ సిబ్బంది పాల్గొన్నారు.

## తెలంగాణ జన సమితి రాష్ట్ర సీనియర్ ఉపాధ్యక్షుడిగా ధర్మార్జున్ నియామకం

భానుపురి/సూర్యాపేట టౌన్

తెలంగాణ జన సమితి రాష్ట్ర సీనియర్ ఉపాధ్యక్షుడిగా సూర్యాపేట చెందిన న్యాయవాది సీనియర్ తెలంగాణ జన సమితి నాయకుడు తెలంగాణ ఉద్యమకారుడు కుంట్ల ధర్మార్జున్ పార్టీ రాష్ట్ర సీనియర్ ఉపాధ్యక్షుడిగా నియమిస్తూ తెలంగాణ జన సమితి అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరాం ఉత్తర్వులు జారీ చేశారు. విప్లవ విద్యార్థి ఉద్యమ నాయకుడిగా ప్రయాణం మొదలెట్టి విప్లవోద్యమ నాయకుడిగా ఎదిగి పౌర ప్రజాస్వామ్య ఉద్యమంలో క్రియాశీలకంగా కొనసాగిన ధర్మార్జున్ తదుపరి మలిదశ తెలంగాణ ఉద్యమంలో తెలంగాణ విద్యావంతుల వేదిక డివిజన్ కమిటీ స్థాయి నుండి రాష్ట్ర కార్యదర్శి వరకు అంచలంచలుగా ఎదిగాడు తెలంగాణ ఉద్యమంలో ప్రధాన భాగస్వామిగా ఉంటూ అరెస్టులను జైలను ఎదుర్కొంటూ తన సహచర ఉద్యమకారులు కాపాడుకుంటూ క్రియాశీలక పాత్ర పోషించాడు. 2018లో ఆనాడు ఉన్న ప్రత్యేక పరిస్థితుల్లో ఏర్పడిన తెలంగాణ జన సమితి పార్టీ ఆవిర్భావ సభ్యుడిగా కొనసాగుతూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా సూర్యాపేట నియోజకవర్గ ఇన్చార్జిగా పార్టీ పలు అంతర్గత కమిటీలకు బాధ్యుడిగా వ్యవహరిస్తూ ఉన్నాడు. ఇటీవల జరిగిన రాష్ట్ర ప్లీనరీ నిర్ణయం మేరకు కొత్త కమిటీని ప్రకటించిన కోదండరాం మొదట నుండి తనకు తోడుగా వెన్నుదన్నుగా ఉన్న ధర్మార్జునుని సీనియర్ ఉపాధ్యక్షుడిగా నియమిస్తూ నిర్ణయం తీసుకున్నారు.

**-తెలంగాణఅమరుల, ఉద్యమకాంక్షల సాధన లక్ష్యంగా కొనసాగుతా.**

తనను రాష్ట్ర సీనియర్ ఉపాధ్యక్షుడిగా నియమించిన కోదండరాం గారికి కృతజ్ఞతలు తెలుపుతూ తెలంగాణ ఉద్యమం అమరవీరుల మరియు ఉద్యమ ఆకాంక్షల సాధన కొరకు ప్రజాస్వామ్య తెలంగాణ నిర్మాణం కొరకు నిరంతరం ప్రజా ఉద్యమాలతో మమేకమవుతూ ముందుకు సాగుతానని ఈ సందర్భంగా ధర్మార్జున్ అన్నారు తెలంగాణ సాధన తోను పాలకవర్గాల మార్పుతోను తమ లక్ష్యం నెరవేరలేదని మారాల్సింది పాలకులు కాదని పాలన విధానశీ అని ఆయన అన్నారు. నేడు ప్రజలు కేంద్రంగా కాకుండా పెట్టుబడి కేంద్రంగా రాజకీయాలు నడుస్తున్నాయని వీటి మార్పు లక్ష్యంగా దీర్ఘకాలిక ప్రజా ఉద్యమం నిర్వహిస్తామని ఆయన అన్నారు.



## అనారోగ్యంతో మాజీ ఎంపిటిసి అనురాధ మృతి

భానుపురి/కట్టంగూర్



మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, హైకోర్టు న్యాయవాది శేరి చత్రపతి సతీమణి మాజీ ఎంపిటిసి శేరి అనురాధ మంగళవారం రాత్రి అనారోగ్యంతో మృతి చెందారు. కట్టంగూర్ లోని స్వగృహంలో వివిధ పార్టీలకు చెందిన నాయకులు మృతదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. నివాళులు అర్పించిన వారిలో శాసనమండలి మాజీ డిప్యూటీ చైర్మన్ నేతి విద్యాసాగర్, మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు దైద రవీందర్, కొండేటి మల్లయ్య, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నలగాటి ప్రసన్న రాజ్, మాజీ జెడ్పిటిసిలు సుంకర బోయిన నర్సింహ్మ, తరాల బలరాం, స్థానిక సర్పంచ్ ముక్కామల శ్యామల శేఖర్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సుంకరబోయిన వెంకన్న, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు చెరుకు యాదగిరి, లతోపాటు పలు గ్రామాల సర్పంచులు, వివిధ పార్టీల నాయకులు నివాళులర్పించారు.

## గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ధర్నా

భానుపురి/కట్టంగూర్

గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించి, వారికి రావాల్సిన సౌకర్యాలను కల్పించాలని డిమాండ్ చేస్తూ గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్(సీఐటీయూ) ఆధ్వర్యంలో బుధవారంకట్టంగూరు ఎంపీడీవో కార్యాలయం ఎదుట కార్మికులు ధర్నా నిర్వహించారు. అనంతరం ఎంపీడీవో, ఎంపీవోకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు పోన్న అంజయ్య మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను అధికారులు వెంటనే పరిష్కరిం చాలని కోరారు. కార్మికులకు ప్రభుత్వం కల్పించాల్సిన సౌకర్యాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు.కార్మికులకు పోస్టల్ ఇన్సూరెన్స్, జీవిత బీమా, గుర్తింపు కార్డులు, దసరా బోనస్ అందించాలని కోరారు. అలాగే దుస్తులు, చెప్పులు, నూనె తదితర సౌకర్యాలు కల్పించేలా గ్రామపంచాయతీ సర్పంచులు, కార్యదర్శులకు



ఆదేశాలు జారీ చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈకార్యక్ర మంలో ఏకుల యాదమ్మ, కత్తుల రామలింగయ్య, పున్నం రాజు, వెంకన్న, యాదగిరి, శంకర్, వినోద, లక్ష్మి, గోపయ్య, ఎల్లమ్మ, అయోధ్య, మల్లమ్మ, రేణుక, యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.

## కట్టంగూర్ లో టీఎస్ యుటిఎఫ్ 7వ జిల్లా మహాసభలు

భానుపురి/కట్టంగూర్

నవంబర్ 1, 2 తేదీలలో కట్టంగూర్ మండల కేంద్రంలో నిర్వహించనున్న తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ జిల్లా 7వ మహాసభల కరపత్రాన్ని మండల విద్యాశాఖాధికారి ఎం.శ్రీలత, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఏ.అంజయ్య గురువారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ఆవిష్కరించారు.?ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఉపాధ్యాయుల హక్కుల సాధనతో పాటు, సమాజ శ్రేయస్సు, ఉపాధ్యాయ సంక్షేమం, ప్రభుత్వ విద్యావ్యవస్థ బలోపేతానికి టీఎస్ యుటిఎఫ్ నిరంతరం కృషి చేస్తోందని పేర్కొన్నారు. నవంబర్ 1, 2 తేదీల్లో నిర్వహించే ఈ జిల్లా మహాసభలను ఉపాధ్యాయులు, మేధా వులు, విద్యారంగ శ్రేయోభిలాషులు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా

**-ఆహ్వాన సంఘం అధ్యక్షులు యర్కల సత్తయ్య,**

ప్రధాన కార్యదర్శి మిట్టపల్లి మురళయ్య మాట్లాడుతూ ఈ మహాసభలలో ఉపాధ్యాయులకు ఉపయుక్తంగా ఉండడానికి ఎఫ్ ఎల్ ఎన్, టి ఎల్ ఎం మేళా నిర్వహిస్తున్నామని, అదేవిధంగా



సామాజిక కార్యక్రమంలో భాగంగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు మాజీ ఎమ్మెల్సీలు ప్రొఫెసర్ నాగేశ్వర్, అలుగుబెల్లి నర్సిరెడ్డి లతో విద్యా,వైజ్ఞానిక సెమినార్ నిర్వహించలనట్లు పేర్కొన్నారు. ఉపాధ్యాయులు అత్యధిక సంఖ్యలో హాజరై మహాసభలను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో సంఘం మం డల అధ్యక్షులు పి.రాములు,కోశాధికారి డి.క్రిష్ణ, ఉపాధ్యక్షులు బి.ఆంజనేయులు, ఎం.మురళీకృష్ణ,దుర్గ, జయమ్మ, శ్రీదేవి ఉన్నారు.